


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 143 | బుధవారం 2 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 143 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 2 WEDNESDAY JUNE 2025 | PAGES : 8 | Rs :2-00

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది: నారా లోకేశ్

**ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత**

**గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస**

**ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నారా లోకేశ్**



అమరావతి:ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మెజీషియన్, హిప్నాటిస్టు, రచయిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఆయన తెలుగు ప్రజలకు సుపరిచితులు. ఆయన మరణ వార్తతో వ్యక్తిత్వ వికాస రంగంలో విషాదం నెలకొంది. పట్టాభిరామ్ మరణం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. "ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా రచయితగానూ విశేష కీర్తిని గడించారు. తెలుగుతో పాటు ఇంగ్లిష్, కన్నడ, తమిళ భాషల్లోనూ ఆయన అనేక పుస్తకాలు రచించారు. ఒత్తిడిని జయించడం, ఆత్మవిశ్వాసం, మానవ సంబంధాలు వంటి అంశాలపై భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి పలు దేశాల్లో వేలాది వర్క్‌షాపులు నిర్వహించి లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికి గాను ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆయన, సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), రాష్ట్ర పోలీసు అకాడమీ, షార్ శ్రీహరికోట, డీఆర్‌డీఎల్, భారత్ డైనమిక్స్, ఎన్ఐఆర్‌డీ సహా అనేక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆయన గౌరవ సలహాదారుగా సేవలు అందించారు. ఆయన మృతి వ్యక్తిత్వ వికాస రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

### ఆ రోజు నుంచి మహిళలకు...

## ఉచిత బస్సు ప్రయాణం: చంద్రబాబునాయుడు

**తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం**


**ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి**

**గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శ**

**సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ**

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ**

**ప్రజావేదికలో డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచిన చంద్రబాబు**



అమరావతి: ప్రతి నెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందంటే, దానికి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా మలకపల్లిలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక'లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు, లబ్ధిదారులకు పింఛన్లు సక్రమంగా అందని దుస్థితి ఉండేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 'పేదల సేవలో' అనే కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందని తెలిపారు. కేవలం పింఛన్ల కోసమే ప్రభుత్వం ప్రతినెలా రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. "రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకుంటాం. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది" అని చంద్రబాబు ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, ఆ ఫలాలను పేదలకు పంచుతామని పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. 'తల్లికి వందనం' పథకం కోసం ఇప్పటికే రూ. 10,000 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం, స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేదికపై ముఖ్యమంత్రి డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచారు.

## ఏపీలో భాజపాని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతా: మాధవ్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో భాజపాని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోహన్ ప్రకటించారు. అనంతరం ప్రస్తుత అధ్యక్షురాలు, రాజ మహేంద్రవరం ఎంపీ పురం పురందేశ్వరి నుంచి మాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్త గర్వపడేలా భాజపాను బలోపేతం చేస్తానని ప్రకటించారు. పదవి అంటే గొప్పస్థానం కాదు.. అదొక బాధ్యత అని అన్నారు.

## రూ.లక్ష కోట్లతో ఆర్‌డీఐ స్కీమ్‌కు ఆమోదం.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలివే!



దిల్లీ: కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన–అభివృద్ధి– ఆవిష్కరణపథకానికి ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం – 2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ. 99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి–రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ. 1853 కోట్ల వ్యయం చేయనుంది.

## సింగయ్య మృతి కేసు..

## జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట




అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. మరోవైపు, ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే?**

ఇటీవల పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటించినప్పుడు ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. మొదట కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టిందని వార్తలు వచ్చినా, కొద్ది రోజుల తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే ఆయన పడినట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా పోలీసులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని జగన్ హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది.

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత



హైదరాబాద్: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ప్రముఖ ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడిగానూ పట్టాభిరామ్ ప్రసిద్ధి. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. పట్టాభిరామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా పేరు పొందారు. ఖైరతాబాద్‌లోని స్వగృహంలో పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. బీవీ పట్టాభిరామ్.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 'రావ్ సాహెబ్' భావరాజు సత్యనారాయణ సంతానంలోని పదిహేను మందిలో ఒకరు. కౌమారదశలో కాలి వైకల్యంతో కలిగిన ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండుమూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి పట్టాభిరామ్ ఎదిగారు.

**ప్రజలను జాగృతం చేస్తూ.. :** 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సీఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతో పాటు పలు సినిమాల్లో నటించారు. జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్లు ఆరు'లోనూ డాక్టర్ పట్టాభిరామ్‌గానే కనిపించారు. ఈ క్రమంలో సినీ ప్రముఖులు శోభన్ బాబు, అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ, జయప్రద, రాజేంద్రప్రసాద్ తదితరులు ఆయనకు అభిమానులుగా మారిపోయారు. పలు పత్రికల్లో బీవీ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు.

# ఇంటింటికి తిరుగుతూ పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి




రాయల్ జర్నలిజం(కొరిశపాడు) జులై 01: ప్రజా క్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు.అనంతరం కొరిశపాడు మండల పరిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లను ప్రారంభించారు.అనంతరం జల జీవన్ మిషన్ కింద రూ.86.80 లక్షల నిధులతో చేపట్టబోయే తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీని అమలు చేస్తూ ప్రభుత్వం ముందు కెళ్తుందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో నీ తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలు ఉన్న తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేసిందని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ఖజానా పై ఆర్థిక భారం పడినా ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను భారీగా పెంచి అర్హులందరికీ అందిస్తోందని తెలిపారు.దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారుల పింఛన్ల పంపిణీకి ఏడాదికి సుమారు రూ.34 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గుంతలతో శిథిలమైన రోడ్ల దుస్థితి అందరికీ తెలిసిందేననీ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే రూ. 860 కోట్ల రూపాయిలతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు,తారు రోడ్లను కూడా నిర్మించినట్లు తెలిపారు. రైతుల విషయంలోనూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా, మద్ధతు ధర వంటి అనేక సానుకూల నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇటీవల కాలంలో పొగాకు రైతులు కష్టపడి పండించిన పంటను కొనే దిక్కు లేకపోతే రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కున్నారని వారి సమస్యల నుంచి అధిగమించేందుకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం లో త్వరలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు.ఈ నెల లోనే సూపర్ సిక్స్ పథకాల్లో అన్నదాత సుఖీభవ పథకం ను అమలు చేసి,ఆ పథకం ద్వారా రైతన్నలకు ఆర్థిక తోడ్పాటు గా నగదు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రం లో సుపరిపాలన నడుస్తుందని,అలానే వచ్చే నెల ఆగస్ట్ 15 వ తేదీ దేశ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సులో ప్రయాణం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుం దని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ప్రజా క్షేమం కోసమే పనిచేస్తుందని రాష్ట్ర ప్రజలకు బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర




రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అని శాసనసభ్యులు వేగేశన పిలుపునిచ్చారు."సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు "సమీక్ష సమావేశం" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర అని అన్నారు. బాపట్ల నియోజకవర్గంలలో 202 బూత్ ల పరిధిలో విస్తృతంగా కార్యక్రమం జరగాల న్నారు. రోజుకు ఒక్కొక్క బూత్ ఇన్ ఛార్జ్ 50 ఇళ్లకు వెళ్లాలి ప్రతి ఇంటి వద్ద 2 నుంచి 3నిమిషాల సమయం కేటాయి ంచాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను యాప్ లో అప్ లోడ్ చేయాలి. పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పాత-కొత్త వారిని కలు పుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఏడాదిలో ఏం చేశాం ఏం చేయబోతు న్నామనేది ప్రజ లకు వివరించాలని అన్నారు. ఇందులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కూడా పరిష్కారం కావాలిని అన్నారు. గత ఐదేళ్ల జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శక్తి యాప్ల పై అవగాహన గ్రామాలకు విస్తరింప చేస్తున్న జిల్లా శక్తి బృందం..



రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని పాఠశాల విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేధ చట్టం, శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా శక్తి బృందాల ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచనల మేరకు బాపట్ల హెడ్క్వార్టర్స్ శక్తి బృందం ఇన్చార్జి ఎస్ఐ అనిత మంగళవారం బాపట్ల మండలం ముత్తయిపాలెం గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ, మహిళలకు, విద్యార్థినులకు భద్రత కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా నలుగు శక్తి బృందాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే "శక్తి యాప్" ఆవశ్యకత, చట్టపరంగా మహిళలకు ఉన్న హక్కులు తదితర విషయాల గురించి అవగాహన కల్పించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి ప్రతి విద్యార్థినికి అవగాహన ఉండాల న్నారు. తల్లిదండ్రులు తప్ప ఇతరులు శరీరంలో ఎక్కడెక్కడ తాకితే అది బ్యాడ్ టచ్ అయ్యే అవకాశ ముందనే విషయం వివరించారు. ఎవరైనా బ్యాడ్ టచ్ చేయ దానికి ప్రయత్నిస్తే వెంటనే గట్టిగా అరవాలని, అక్కడి నుండి తప్పించుకోవాలని సూచించారు. ఆ విషయం ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. మహిళలు, విద్యార్థి నులు ఏదైనా అనుకోని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, పోలీస్ శాఖ తక్షణ సహాయం పొందేందుకు "శక్తి మొబైల్ యాప్" ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్లోని %యూూ% బటన్ నొక్కిన వెంటనే సంబంధిత పోలీస్ సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని సహాయం అందిస్తారని వివరిం చారు. మహిళలు, విద్యార్థినులు తప్పక "శక్తి యాప్" వారి మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ అనిత, హెడ్క్వార్టర్ శక్తి బృంద సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యం లో ఘనంగానిర్వహించిన అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: నిత్యం ప్రజా సేవకే అంకితమైన ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బాపట్ల కేంద్రంగా జరుపుకోవడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు(మేధా శ్రీనివాసరావు) అన్నారు. అఖిలేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్ములపాలెం బ్రిడ్జి వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జన్మదిన వేడుకలు మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలకు ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఏ దళిత అల్ప సంఖ్యక అగ్రవర్ణ పేదల ఉన్నతి కోసం అఖిలేష్ యాదవ్ సాదాహరణంగా పోరాటం చేశారన్నారు. సామాజిక న్యాయ ప్రతిపాదికగా పరిపాలన కొనసాగించాలని సమాజవాది పార్టీ పనిచేస్తున్నట్లు వివరించారు. అతి త్వరలో అఖిలేష్ యాదవ్ పర్యటన బాపట్లలో ఉండేవిధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. సిపిఐ నాయకుడు సింగరకొండ మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా సమాజవాది పార్టీ తలపెట్టి కార్యక్రమాలు అన్నిటికీ తాము మద్దతు తెలియజేస్తామని, ఏపీలో కూటమి పరిపాలన వైఫల్యాలు ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, కరీం, శరత్ కుమార్, చిన్న వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు ఎస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పురపాలక సంఘ ఇంజనీరింగ్ సిబ్బంది వినూత్న నిరసన ప్రదర్శన....




రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: పురపాలక సంఘాలలో పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ తక్కువ జీతాలతో కుటుంబ పోషణలకు ఇబ్బంది పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకుని తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని మునిసిపల్ ఇంజనీరింగ్ బాపట్ల పట్టణ యూనియన్ అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు. దేశవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని జరుగుతున్న నిరసనలో భాగంగా బాపట్ల పురపాలక సంఘ ఇంజనీరింగ్ సిబ్బంది మోకాళ్లపై నిలబడి మంగళవారం కార్యాలయం ముందు వినూత్న నిరసన తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ వాటర్, పార్కు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్, వెహికల్ డిపో మెకానికులు కార్మికుల జీతాలు పెంచాలని మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు 17 రోజులకు సమ్మె ప్రకటించామన్నారు. పై తెలిపిన కార్మికులందరికీ తక్షణమే ప్రభుత్వం జీతాలు పెంచాలని, హాలో హాలో పనిచేస్తున్నటువంటి ప్రతి కార్మికుడికి తల్లికి వందనం పథకం వర్తింపచేయాలని అనేక సంక్షేమ పథకాలు అన్నీ కూడా మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం జీవో నెంబర్ 36 ప్రకారం 24,500 వేతనం అమలు చేయాలని కోరారు. 12వ పిఆర్సి అమలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు కే శరత్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు హరిబాబు, అంకారావు, రత్నం, నాని, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా అన్నం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ను బిజెపి అధిష్టానం నియమించింది. అన్నం సతీష్ ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. బాపట్ల నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో పట్టున్న నాయకుడిగా వేలాది మంది అభిమానులు ఉన్న ప్రజా నాయకుడిగా నిలిచారు. భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నికకు గాను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ను అధిష్టానం నియమించింది.త్వరలో జరిగే జాతీయ అధ్యక్ష ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ తరపున అన్నం సతీష్ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోను న్నారు.భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షులు పి.వి. యన్.మాధవ్ కు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నం సతీష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు

# పివిఎన్ మాధవ్‌కు అన్నం అభినందనలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జులై 01: రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకుడు ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పివిఎన్ మాధవ్ ను అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పార్టీని మరింత అభివృద్ధి చేసి కార్యకర్తలకు అండగా నిలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తామన్నారు. ఇప్పటికే దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పాటు పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నారని, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో కలిసికట్టుగా పని చేస్తామన్నారు.

# పెంచిన పెన్షన్‌ను అర్హులకు నూరుశాతం ఇంటికి వెళ్లి అందజేస్తున్నాం






రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 01: నియోజకవర్గంలో పెన్షన్ దారులందరకి ప్రభుత్వ అధికారులు సిబ్బందితో పాటు కూటమి నాయకులు కూడా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నామని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. పెన్షన్ దారులకు జులై ఒకటవ తేదీన తెల్లవారుజామునుండే ప్రభుత్వ సిబ్బంది, అధికారులు పెన్షన్ పంపిణీ చేశారు. వీరితో పాటు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాపట్ల మండలంలోని మర్రిపూడి, పూండ్ల, గోపాపురం గ్రామాలలో ఎన్టీఆర్ భరోస పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ ను పెంచి ప్రతి నెల ఒకటో తేదీనే నూరు శాతం అందజేస్తున్నామన్నారు. పేదల ప్రభుత్వంగా సంవత్సర కాలం పూర్తి చేసుకొని ప్రజా సంక్షేమ పాలన అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, తహసిల్దార్ సలీమా, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ఎం.పి.డి.ఓ బాబురావు, పి.ఆర్.ఎ.ఈ మోసస్ రావు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తులను ఎదుర్కొనేందుకు మైక్రోలెవెల్ ప్లానింగ్‌తో సిద్ధంగా ఉండాలి

## విపత్తుల నియంత్రణ కార్యాచరణను పటిష్టంగా చేపట్టాలి..వరద పరిస్థితులపై కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష..

ఏలూరు గోదావరి వరద, అకాలవరద పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు విపత్తు నియంత్రణ కార్యాచరణను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో, సబ్ కలెక్టర్, ఆర్డిఓలు, పోలీస్, రెవిన్యూ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై గోదావరి వరద నియంత్రణ, ఫ్లాష్ ఫ్లడ్, సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద సంసిద్ధత ప్రణాళిక కింద చేపట్టవలసిన ముందస్తు చర్యలను గత అనుభవాల నేపద్యంలో అవసరమైన ప్రత్యేక చర్యలను వివరించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు మండల స్థాయిలో రెవిన్యూ, పోలీస్, విద్యుత్, ఫైర్ సర్వీసెస్,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల పేర్లు, అత్యవసర ఫోన్ నెంబర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. వరదల సమయంలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల్లో వరద, భారీ వర్షాల పరిస్థితులకు సంబంధించి అత్యవసర సందేశాలు పంపేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వరదలకు సంబంధించి జిల్లా సరిహద్దుల్లోని ఎఎస్ఆర్, భద్రాద్రికొత్తగూడెం, కృష్ణాజిల్లాల అధికారులతో కూడిన ఇంటర్ డిస్టిక్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రాచలంతోపాటు గోదావరి నదికి మరింత ఎగువ తెలంగాణాలోని ఆయా ప్రాంతాల్లో నమోదు అవుతున్న వరద సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తద్వారా వరద సహాయ చర్యలను మరింత ముందుగా చేపట్టేందుకు సమయం ఉంటుందని సూచించారు. కుక్కునూరు, వేలేరుపాడులో 101 నివాసిత ప్రాంతాల్లో మొదటి, రెండవ, మూడవ వరద ప్రమాద హెచ్చరికలకు అనుగుణంగా పునరావాస కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పునరావాస కార్యక్రమాలకు సంబంధించి ఆర్ డబ్ల్యుఎస్, డిపివో, విద్యుత్, ఎంపిడివోలతో కూడిన బృందం రిలీఫ్ కేంద్రాలను సంయుక్త తనిఖీ చేసి అక్కడవున్న సౌకర్యాలను పరిశీలించి, స్థానికుల అవసరాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని నివాసిత ప్రాంతాల్లో హ్యాండ్ పంపుల పనితీరును పరిశీలించాలని, తాత్కాలిక టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారంవున్నవేలాడి వుండే విద్యుత్ లైన్లను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 3 నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను సమకూర్చాలన్నారు. వరద సహాయచర్యలకు వాడే జెసిబిలు, బోట్లు, తదితర యంత్రాలు, ఇన్వెంటరీ సామాగ్రి నిల్వలను సమకూర్చేందుకు సంబంధిత డిపిసి ముందుగానే సమావేశమై ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 8,9 నెలలు నిండిన గర్భిణీల జాబితాను సిద్ధం చేసి వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా వృద్ధులను కూడా గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యులంతా హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా, వైరల్ ఫీవర్లు నియంత్రణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. తగినంత క్లోరిన్ ట్యాబిలెట్లను సిద్దం చేయాలన్నారు. మొబైల్ అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ సర్వీసెస్ వరద ప్రభావిత ప్రాంతాలకు సమీపంలో అవసరమైన రక్షణ సామాగ్రిని సిద్ధం చేయాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ప్రజల తరలింపు, నిత్యావసర వస్తువులు,రవాణాకు అవసరమైన కండిషన్ లో ఉన్న బస్సులను సిద్ధంచేయాలని ఆర్.టి.సి. అధికారులను ఆదేశించారు. మూగజీవాల రక్షణకు కూడా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల భీమాపై ఆయా ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పశుగ్రాసం, టిఎంఆర్ పంపిణీకి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక జెడిని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డిపివోను కలెక్టర్ ఆదేశించారు. చెట్లు నేలకొరిగిన సమయంలో తొలగించేందుకు అవసరమైన పవర్ సాస్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావస కార్యక్రమాలకు అవసరమైన బోట్లను సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ జెడి ని కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు ప్రాంతంలో గతంలో ఫ్లాష్ ఫ్లడ్ సమయంలో కోతకు గురైన గండ్ల పూడ్చివేత పనులన్నింటిని పూర్తిచేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్, విద్యాసంస్థలు, హాస్పటల్స్ ,తదితర భవనాలకు చేపట్టవలసిన మరమ్మతులను గుర్తించాలన్నారు. వరద ప్రభావిత 10 మండలాల్లో వినియోగించేందుకు అవసరమైన డ్రోన్లను అందుబాటులో ఉంచి ట్రైయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఏలూరు, నూజివీడులో వరద, అకాల వర్షాల మూలంగా సంబంవించే పరిస్థితులను ఎదుర్కొనేందుకు మున్సిపల్ కమీషనర్లు, సబ్ కలెక్టర్, ఆర్డిఓలు సమన్వయంతో పనిచేయాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ



వరద ప్రభావిత ప్రాంతాల్లో వినియోగానికి ముందస్తుగా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సరఫరాకు అవసరమైన మూడు నెలల నిత్యావసర వస్తువులను సిద్ధం చేసినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను గుర్తించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్,విద్యుత్, వ్యవసాయ అనుబంధరంగాలు, రవాణా, ఆర్.టి.సి., వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఫైర్ సర్వీసెస్, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోకవరంలో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం



గోకవరంజులై 1: ప్రపంచ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని గోకవరంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి యాజమాన్యం ప్రసాద్, డాక్టర్ పాలూరి బోసు బాబు, కందుల బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సాల్మన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## అత్తిలి బాలికల జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్

### మాతృభాష తో పాటు హిందీ కూడా నేర్చుకోవాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



అత్తిలి జులై 1: అత్తిలి బాలికల జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థినీలతో కొంత సమయం ముచ్చటించారు, ఎలా చదువుతున్నారు, ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెబుతున్నారా, స్కూలు ఆవరణ ఎలా ఉంటుంది మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పథకం ఆహార పదార్థాలు రుచికరంగా ఉంటుందా అని పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి కూడా మన మాతృభాషతో పాటు నేషనల్ భాష అయిన హిందీ కూడా నేర్చుకోవాలని, భవిష్యత్తులో ఉపయోగమని అన్నారు. ప్రతిరోజు ఐదు హిందీ పదాలను క్రమం తప్పకుండా పిల్లలకు నేర్పాలని హిందీ టీచర్ కి సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా తయారు చేసే వంటకాలను పరిశీలించారు. వంటగది పరిసరాలను ఎప్పుడు పరి శుభ్రముగా ఉంచాలని అన్నారు. మెనూ ప్రకారం వంటలను శుభ్రముగా చేయాలని పిల్లలు తినే ఆహారం లో ఎటువంటి పొరపాట్లు జరిగిన ఉపేక్షించమని ఎండిఎం వర్కర్లకు ఆదేశించారు. సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని పరిశీలించి స్వయంగా పిల్లలకు వడ్డించారు. స్కూలు ఆవరణ అంతా క్లీన్ అండ్ గ్రీన్ గా ఆహ్లాదముగా ఉండాలన్నారు. టాయిలెట్ ప్రతిరోజు శుభ్రము గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశం చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట తాహసిల్దార్ వంశీ, ఎం ఈ ఓ 1, ఎన్ రమేష్, ఎంఈఓ 2 కె..ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, జి.విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్లు పంపిణీ చేసిన ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**దేవిపట్నం(జూలై 1):** మంగళవారం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏడు మండలాల్లోని వివిధ గ్రామాలలో వివిధ రకాలైన సామాజిక పింఛన్లు పంచాయితీ సచివాలయాల సిబ్బందితో ఇండ్ల వద్దకు చేరే విధంగా ఉదయం నుండి ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజిక పింఛన్లు సాధ్యమైనంతవరకు లబ్ధిదారులకు ఈరోజు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ఇందుకూరుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది ఎంతమంది సిబ్బంది ఉన్నది అదేవిధంగా ప్రతిరోజు అవుట్ పేషెంట్లు ఎంతమంది వచ్చుచున్నది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. ఎవరైనా జ్వరములతో వచ్చిన వారిని వెంటనే రక్త నమూనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని అదేవిధంగా వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు.అదేవిధంగా ఇందుకూరుపేట గ్రామంలోని కొన్ని వీధులలో ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించడం జరిగింది. అనంతరం కొత్త వీధి (మునిని కుంట) గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు ఎవరైన సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ఎడల వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజు మెనూ అమలు చేయాలని అదేవిధంగా ప్రతిరోజు వేడివేడి ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు కాచి చల్లార్చిన త్రాగునీరు అందించాలన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందినది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. పాలు, గుడ్లు, కూరగాయలు, నిత్యవసర సరుకులు ప్రతినెల వెండర్లు ఏవిధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నది, ఉపాధ్యా యులు ఎంతమంది ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.

# దండకారణ్యంలో మరో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి



హైదరాబాద్: ఒడిశా దండకారణ్యంలో మరోసారి ఎన్‌కౌంటర్ కలకలం రేపింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడితో సహా పార్టీ సభ్యుడు మృతి చెందినట్టుగా తెలిసింది. ఈ ఘటన కంధమల్ జిల్లా లో సోమవారం రోజున జరిగిందని తెలిసింది. ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని సుఖాలద గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారాసపడ్డారు. తప్పించుకునే ప్రయత్నంలో మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పును ప్రారంభించారు. ఘటనా స్థలం నుంచి భారీగా పోలీసులు మందుగుండు సామాగ్రి, రైఫిళ్లు, పిస్టోల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులు చందన్, మంకుగా గుర్తించారు. ఈ ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయని పోలీసు వర్గాలు ధృవీకరిస్తున్నాయి. భద్రతా సిబ్బంది దట్టమైన అడవిని జల్లెడపడుతున్నారు. మృతిచెందిన మావోయిస్టులు గతంలో హింసాత్మక కార్యకలాపాలలో పాల్గొన్నారని చెబుతున్నారు. మావోయిస్టుల నిర్మూలన ఈ ప్రాంతంలో తీవ్రవాద ప్రభావాన్ని అరికట్టే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు. ఆపరేషన్‌ను ఖచ్చితత్వంతో, ధైర్యంగా నిర్వహించినందుకు ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యోగేష్ బహదూర్ ఖురానియా ఎస్పీ హరీష్ బిసి, డివిఎఫ్ బృందాన్ని అభినందించారు.

# ఏపీలో రైతులకు బంపరాఫర్..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. వంద శాతం రాయితీతో ఆయిల్ పామ్ మొక్కలు పంపిణీ చేస్తోంది. నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటను సాగు చేస్తే లాభాలు పొందవచ్చని ప్రభుత్వం తెలియజేసింది. అంతేకాకుండా, ఎరువులు మరియు ఇతర అవసరాల కోసం హెక్టారుకు రూ. 5,250 సాయం అందిస్తారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. వంద శాతం రాయితీతో ఆయిల్ పామ్ మొక్కలు అందజేస్తోంది. నీటి వసతి ఉన్న రైతులు ఈ పంట వేసుకుంటే లాభాలు వస్తాయని అవగాహన కల్పిస్తోంది. ఆయిల్ పామ్ సాగుచేసే జిల్లాల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆయిల్ పామ్ మొక్కులు ఉచితంగా ఇవ్వడంతో పాటుగా.. ఎరువులతో పాటుగా ఇతర అవసరాల కోసం హెక్టారుకు రూ. 5,250 సాయం కూడా అందిస్తారు.. ఈ సాయాన్ని నాలుగేళ్ల పాటూ ఇస్తారు. వీటితో పాటుగా ఆయిల్ పామ్ సాగుకు అవసరమైన యంత్రాలను కూడా రాయితీపై అందిస్తారు. వీటిలో మినీ ట్రాక్టర్ ట్రాలీ, గెలల్ని కట్ చేసే కత్తులు, చాప్ కట్టర్లు ఇస్తారు. ఏపీ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతుల కోసం వర్మీ కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇస్తోంది. ఆయిల్ పామ్ మొక్కులు వేసిన తర్వాత నాలుగో ఏడాది నుంచి పంట చేతికి వస్తుంది.. అలా 25 ఏళ్ల పాటూ దిగుబడి ఉంటుంది. ఆయిల్ పామ్ పంట మార్కెట్లో టన్ను ధర రూ. 18వేల 500 నుంచి రూ. 19వేల వరకు ఉంటుంది. అటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా వంట నూనె కొరతను తీర్చే దిశగా ప్రభుత్వం ఈ ప్లాన్ చేస్తోంది. అలాగే మార్కెటింగ్ విషయంలో కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. రైతుల నుంచి ఈ ఆయిల్ పామ్ గెలల్ని పతంజలితో పాటుగా గోద్రేజ్ కంపెనీ కొనుగోలు చేస్తోంది. ఆయిల్ పామ్ సాగు చేయాలనుకుంటున్న రైతులకు ఇది మంచి అవకాశమంటున్నారు అధికారులు. లాభదాయ కంగా ఉంటుందని.. ప్రభుత్వం నాలుగేళ్ల పాటూ ఎరువులు, అంతర పంటలకు సాయం కూడా లభిస్తుందంటున్నారు. ఆసక్తి ఉన్న రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. వారు ఉచితంగా మొక్కులతో పాటుగా కొన్ని రాయితీలు పొందొచ్చంటున్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# హాస్పిటల్‌లోనే యువతి గొంతుకోసి చంపిన ప్రియుడు.. అందరూ చూస్తుండగానే.. ఒక్కరూ ముందుకు రాలేదు



అమరావతి : ప్రేమ పేరుతో నడిచే దారుణాల పరంపర కొనసాగుతూనే ఉంది. మధ్యప్రదేశ్‌లో ఒక యువతిని ఆమె ప్రియుడు ఆసుపత్రిలో అందరూ చూస్తుండగానే దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అసలు ఆ ప్రేమికుడు ఎందుకు అంత దారుణానికి ఒడిగట్టాడు? ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది ఏం చేశారు? పోలీసులు నిందితుడిని పట్టుకున్నారా? ఈ హత్యకు గల కారణాలు ఏమిటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే."ప్రేమ" పేరుతో జరిగే దారుణాలు ఇటీవల కాలంలో ఆందోళనకరంగా పెరిగిపోతున్నాయి. ప్రేమ అనేది ఒక పవిత్రమైన బంధంగా చూడాలి.. కానీ కొందరు వ్యక్తులు దానిని తమ స్వార్థ ప్రయోజనాలకు, ఆధిపత్య ధోరణికి ఒక సాధనంగా వాడుకుంటున్నారు. క్షణికావేశంలో ప్రేమించిన వారి ఉసురు తీసుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన అలాంటి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ యువతిని ఆమె ప్రియుడు ఆస్పత్రిలో అందరి కళ్లముందే చంపేశాడు. ఇంత జరుగుతున్నా బాధితురాలిని కాపాడటానికి ఎవరూ ముందుకు రాలేదు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. నర్సింగ్‌పూర్ జిల్లాలోని పటేల్ వార్డుకు చెందిన సంధ్య చౌదరి అనే విద్యార్థిని.. ఒక బంధువును జూన్ 27న చూడడానికి ఆసుపత్రికి వచ్చింది. ఆస్పత్రిలో సంధ్యను చూసి అభిషే కోష్టి అనే వ్యక్తి ఆమెను ట్రామా సెంటర్ వరకు వెంబడించాడు. సంధ్య ట్రామా సెంటర్‌లోని 22వ గది బయట కూర్చుని ఉండగా.. ఆమెతో కొద్దిసేపు మాట్లాడాడు. అనంతరం అభిషేక్ ఆమెపై దాడి చేశాడు. అందరూ మంది చూస్తుండగానే ఆమె గొంతు కోసి చంపేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో సంధ్య అక్కడికక్కడే చనిపోయింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. ఈ సంఘటన జరిగినప్పుడు చాలా మంది ఆసుపత్రి సిబ్బంది అక్కడే ఉన్నారు. కానీ ఎవరూ ఆమెను కాపాడడానికి ప్రయత్నించలేదు. తాము జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు అభిషేక్.. తమను కూడా చంపేస్తానని బెదిరించినట్లు సిబ్బంది చెప్పారు. ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంధ్య మృతదేహాన్ని కొన్ని గంటలపాటు అక్కడే ఉంచి విచారణ చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియగానే వారు రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. నర్సింగ్‌పూర్ ఎస్పీ మృగాఖి దేకా మాట్లాడుతూ నిందితుడిని గంటలోపే అరెస్టు చేశామని తెలిపారు. నిందితుడు, బాధితురాలు సోషల్ మీడియా ద్వారా పరిచయమై రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఆమె మరొకరితో మాట్లాడుతుందని నిందితుడు అనుమానించాడని చెప్పారు. ఆ తర్వాత ఆమె తనను మోసం చేసిందని.. అందుకే ఆమెను చంపి తాను కూడా చనిపోవాలని నిందితుడు అనుకున్నట్లు వెల్లడించారు. దాడి చేసిన తర్వాత అతను తనను తాను గాయపరచుకోవడానికి ప్రయత్నించాడు.. కానీ అది విఫలమైందని ఎస్పీ తెలిపారు. ఆసుపత్రిలో ఇంత దారుణం జరగడం అందరినీ కలచివేసింది. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆసుపత్రులలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చంద్రబాబు హెలికాప్టర్‌కు ఇబ్బందులు.. గన్నవరంలో ల్యాండింగ్.. ఏం జరిగిందంటే



అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో మార్పులు జరిగాయి. హెలికాప్టర్ గన్నవరం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకుని, రోడ్డు మార్గం ద్వారా కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చర్మకారుడు పోశిబాబు ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ అందజేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు పర్యటనలో మార్పులు జరిగాయి. వాస్తవానికి ముఖ్యమంత్రి ఇవాళ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం బయల్దేరారు.. అయితే చంద్రబాబు ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను వెనక్కు తిప్పి గన్నవరం విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేశారు. వాతావరణం సరిగా లేకపోవడంతో గన్నవరం ఎయిర్‌పోర్టులో హెలికాప్టర్ ల్యాండ్ చేశారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో కాకుండా గన్నవరం నుంచి ప్రత్యేక విమాన ంలో రాజమహేంద్రవరం చేరుకున్నారు.. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లికి చేరుకుని ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ఊరిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ గ్రామానికి చెందిన చర్మకారుడు సనమంద్ర పోశిబాబు ఇంటికి వెళ్లారు. స్వయంగా చంద్రబాబు వెళ్లి పింఛన్ డబ్బుల్ని అందజే శారు. పోశిబాబుతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. మరోవైపు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ముఖ్యంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'భారత మాజీ ఉప రాష్ట్రపతి, గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి 76వ జన్మదినం సందర్భంగా శు భాకాంక్షలు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాలలో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి ఆయన. శాసనసభ్యుడుగా, రాజ్యసభ సభ్యుడుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా%%. ఇలా ఏ స్థాయిలో పనిచేసినా ప్రజాసేవే పరమావధిగా శ్రీ వెంకయ్యనాయుడు భావించారు. అది ఆయన ప్రత్యేకత. ఆ విశిష్ట వ్యక్తిత్వమే ఆయనకు రాజకీయాలలో ప్రత్యేకతను సంతరించి పెట్టింది. శ్రీ వెంకయ్యనాయుడు గారు ఇలాంటి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు. 'తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ శ్రీ బీ.ఆర్ నాయుడు గారికి జన్మదిన శు భాకాంక్షలు. ఆ శ్రీవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ టీటీడీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోల్డ్ బాండ్ల ధరల ప్రకటన.. 240 శాతం లాభం, ఆపైన వడ్డీ.. లక్షకు ఎంతొస్తుందంటే?



అమరావతి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సార్వభౌమ పసిడి బాండ్లు ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తున్నాయి. 2017- 18, 2018- 19లో విడుదలైన గోల్డ్ బాండ్లను ప్రీ మెచ్యూర్ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. ఈ ఏడేళ్లలో 240 శాతం మేర లాభాలు అందించాయి. బంగారం రేట్లు భారీగా పెరగడం, వార్షిక వడ్డీ ఉండడం వంటి కారణాలతో వీటిపై అధిక లాభాలు అందిస్తున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. నేరుగా బంగారం కొనుగోలు చేయకుండా పసిడిలో పెట్టుబడులు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సార్వభౌమ పసిడి బాండ్లు సరైన ఎంపికగా చెప్పవచ్చు. ఈ బాండ్లు ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తున్నాయి. 2017-18 సిరీస్ -14, 2018-19 సిరీస్ 4 బాండ్లకు సంబంధించిన ప్రీమెచ్యూర్ రిడంప్షన్ ధరలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) విడుదల చేసింది. ఈ బాండ్లను ముందస్తుగా విక్రయించేందుకు జులై 1వ తేదీ నుంచి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. గడిచిన ఏడున్నరేళ్లలో పెట్టుబడులపై ఏకంగా 240 శాతం మేర రాబడులు అందించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ 30, 2025 రోజున విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. రిడంప్షన్ తేదీ రోజుకు ముందు మూడు రోజుల్లో 999 ప్యూర్ గోల్డ్ ధరల సగటు ఆధారంగా సావరిన్ గోల్డ్ బాండ్ల ధరలను నిర్ణయిస్తారు. ఈ జూలై 1, 2025 కోసం ప్రీమెచ్యూర్ రిడంప్షన్ ధరల ప్రకారం ఒక యూనిట్ ఎస్‌జీబీ ధర రూ. 9,628గా నిర్ణయించారు. జూన్ 26, జూన్ 27, జూన్ 30,2025 రోజున ధరల సగటు ఆధారంగా ఈ రేటును ఆర్‌బీఐ ప్రకటించింది. సావరిన్ గోల్డ్ బాండ్లు 2017-18 సిరీస్ 14ను జనవరి 2018లో జారీ చేశారు. అప్పుడు గ్రాము బంగారం ధర రూ. 2,831గా ఉంది. ఇప్పుడు రూ. 9628తో చూసుకుంటే ఏకంగా 240 శాతం రిటర్న్స్ ఇస్తున్నాయి. ఇక జనవరి 2019లో గోల్డ్ బాండ్లు 2018-19 సిరీస్ 4 విడుదల చేయగా అప్పుడు గ్రాము గోల్డ్ ధర రూ. 3119గా ఉంది. ఆర్‌బీఐ ప్రకటించిన ధరతో పోలిస్తే ఈ బాండ్లు 208 శాతం మేర లాభాలు అందించనున్నాయి. అలాగే వీటిపై వార్షిక వడ్డీ రేటు 2.5 శాతం మేర అదనంగా లభించనుంది. సావరిన్ గోల్డ్ బాండ్లలో పెట్టుబడులు పెట్టుబడి పెట్టిన వారికి బంగారం ధరలు పెరిగితే లాభాలు రావడంతో పాటు వడ్డీ సైతం లభిస్తుంది. వార్షికంగా సగటు వడ్డీ రేటు 2.5 శాతంగా నిర్ణయించారు. ఇది ఫిక్స్‌డ్ వడ్డీ రేటు. ఈ వడ్డీని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెట్టుబడిదారుల ఖాతాల్లో జమ చేస్తుంటారు.

గోల్డ్ బాండ్ రిటర్న్స్..

ఒక వ్యక్తి 2018 జనవరిలో రూ. 1 లక్షతో ఈ బాండ్లు కొనుగోలు చేశాడు అనుకుందాం. అప్పటి ధర ప్రకారం 35.32 గ్రాముల బంగారాన్ని పొందుతారు. నేటి ధర ప్రకారం ఈ బంగారం విలువ రూ. 3,40,091.84 అవుతుంది. అంటే వారి పెట్టుబడిపై లాభం రూ. 2,40,091 వస్తుంది. అలాగే దీనికి అదనంగా 7 ఏళ్లలో వారికి రూ. 17,500 వడ్డీ సైతం లభించింది. ఫలితంగా రూ. 1 లక్ష పెట్టుబడికి అదనంగా రూ. 2.57 లక్షలకుపైగా వస్తుంది.

# ఎట్టకేలకు భక్తులను కరుణించిన మల్లన్న..



నంద్యాల : జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో సామాన్య భక్తుల సౌకర్యార్థం నేటి నుంచి శ్రీశైల మల్లికార్జున స్వామి వారి ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం అవుతుందని శ్రీశైల దేవస్థానం ఈ.ఓ శ్రీనివాసరావు తెలిపారు. గతంలో లాగానే వారంలో 4 రోజుల పాటు అనగా మంగళ, బుధ, గురు, శుక్ర వారాలలో మధ్యాహ్నం గం.1.45 నుంచి 3.45 వరకు రెండు గంటల పాటు స్వామివారి ఉచిత స్పర్శ దర్శనం కొనసాగుతుందని ఈ.ఓ శ్రీనివాసరావు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ శ్రీ మల్లికార్జున స్వామిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలనే ప్రతీ భక్తుడి కోరికకు అనుగుణంగా ఈ ఉచిత స్పర్శ దర్శనం సౌకర్యం పునః ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఉచిత స్పర్శ దర్శనంలో కూడా కొత్తగా టోకన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఉచిత దర్శనం కోసం ఏరోజుకారోజు కౌంటర్ల ద్వారా టోకన్లను జారీ చేయబడుతాయన్నారు.ఈ కంప్యూటరైజుడు టోకన్లలో భక్తుని పేరు, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబరును నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ టోకన్లను ఉచిత దర్శనం ప్రవేశద్వారం వద్ద గల స్కానింగ్ ద్వారా తనిఖీ చేసి భక్తులను ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందనీ ఉచిత స్పర్శదర్శనాన్ని భక్తులను కేవలం ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా మాత్రమే అనుమతించనున్నారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఉచిత స్పర్శ దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులతో ధరించవలసి వస్తుంది భక్తుల రద్దీ కారణంగా మహాశివరాత్రి, ఉగాది, దసరా మహోత్సవాలు, శ్రావణ మాసం, కార్తిక మాసంలతో పాటు ప్రభుత్వ సెలవు రోజులలో ఈ ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉండదని తెలిపారు.

# సారూ.. జర కనికరించండి..



అమరావతి : ఆ రోజు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే.. ఈ సందర్భంగా అనేక మంది తమ ఫిర్యాదులతో కలెక్టరేట్‌కు క్యూ కట్టారు. మీడియా ప్రతినిధులు ఫిర్యాదుదారుల నుంచి వారి సమస్యలపై మాట్లాడుతున్నారు. అదే సమయంలో వీపునకు స్కూల్ బ్యాగ్ తగిలించుకొని ఒక ఎనిమిదేళ్ల బాలుడు కలెక్టరేట్‌లోకి వచ్చాడు. అటు ఇటు తిరుగుతున్నాడు. మొదట ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత బాలుడిని చూసిన ఓ మీడియా ప్రతినిది ఎం కావాలి బాబు ఎందుకొచ్చావంటూ ప్రశ్నించారు. కలెక్టర్‌ను కలవలంటూ ఆ బాలుడు చెప్పాడు. వెంటనే ఆ బాలుడిని తీసుకొని మీడియా ప్రతినిధులు గ్రీవెన్స్ హాల్లోకి వెళ్ళారు.గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కూడా బాబును దగ్గరకు తీసుకొని ఎందుకొచ్చావంటూ ప్రశ్నించారు. మా అమ్మ టిఫిన్ బండిని రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారు. తిరిగి పెట్టడానికి అధికారులు ఒప్పుకోవటం లేదు. నాకు గుండెకు సంబంధించిన వ్యాధి ఉంది. పెద్ద అయిన తర్వాత ఆపరేషన్ చేస్తామన్నారు. అందుకే అమ్మ టిఫిన్ బండి పెట్టుకొని కష్టపడుతుంది అని చెప్పాడు. అంతే కాకుండా తన తండ్రి లారీ డ్రైవర్ గా పని చేస్తుంటాడని కూడా తెలిపాడు. అయితే అధికారులు బండి పెట్టనివ్వకపోవడంతో అమ్మ చనిపోదామంటుందని తనకు భయం వేసి కలెక్టరేట్ వచ్చానని చెప్పుకొచ్చాడు.అయితే బాలుడు తమ ధైర్యంగా సమస్య చెప్పడంతో పాటు గతంలో తమ సమస్యపై స్థానిక ఎమ్మెల్యేకు రాసిన అర్జీని కూడా కలెక్టర్‌కు చూపించాడు. బాలుడు యశ్వంత్ చెప్పినదంతా విన్న కలెక్టర్ నాగలక్ష్మి. వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారు. బండి పెట్టుకొనే అవకాశం కల్పించాలని సిబ్బందికి తెలిపారు.కలెక్టర్ ఆదేశాలతో కార్పోరేషన్ కమీషనర్ పులి శ్రీనివాస్ సాయంత్రానికి జిజిహెచ్ వద్ద టిఫిన్ బండి పెట్టుకునేలా యశ్వంత్ కుటుంబానికి వెసులుబాటు కల్పించారు. దీంతో తల్లి కొడుకు ఇద్దరూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కాగా తమ సమస్య పరిష్కారం కోసం బాలుడు చూపించిన ధైర్యాన్ని కలెక్టర్ సహా అధికారులు అందరూ కొనియాడారు.

# రేషన్ పంపిణీలో చరిత్ర సృష్టించిన సివిల్ సప్లయ్స్ శాఖ.. ఏకంగా 95 శాతం మందికి

హైదరాబాద్: రాష్ట్రంలో సివిల్ సప్లయ్స్ శాఖ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. జూన్, జులై, ఆగస్టు మూడు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ పంపిణీలో నయా రికార్డు సృష్టించింది. దాదాపు 95 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేసి సరికొత్త రికార్డు నమోదు చేసింది. నెల వారీ రేషన్ పంపిణీలో 85 శాతానికి మించదని.. కానీ మూడు నెలల రేషన్ పంపిణీ మాత్రం 95 శాతం పూర్తైందని అధికారులు వెల్లడించారు. కొన్ని జిల్లాల్లో వంద శాతం రేషన్ పంపిణీ జరిగిందన్నారు. అలానే సెప్టెంబర్ బరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఉండదని తెలిపారు. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ రేషన్ పంపిణీలో సరికొత్త రికార్డు సృష్టించింది. జూన్, జులై, ఆగస్టు మూడు నెలలకు కలిపి ఒకేసారి రేషన్ పంపిణీ చేసిన సంగతి తెలసిందే. ఈ క్రమంలో మూడు నెలలకు సంబంధించి.. మొత్తం 95 శాతం మంది లబ్ధిదారులకు విజయవంతంగా రేషన్ పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. సాధారణంగా ప్రతి నెల చేసే రేషన్ పంపిణీలో కనీసం 85 శాతం కూడా మించదని.. కానీ ఈసారి ఒకే నెలలో మూడు నెలల కోటాను 95 శాతం పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.ప్రస్తుతం తెలంగాణలో రేషన్‌కార్డు ఉన్న వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెటలిసిందే. ఈ క్రమంలో మూడు నెలల రేషన్ పంపినీలో భాగంగా లబ్ధిదారులకు 5.40 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17,349 రేషన్ షాపుల ద్వారా 91.83 లక్షల రేషన్ కార్డుదారులకు ఈ పంపిణీ జరిగింది. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయగా.. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పంపిణీ చేసింది.

పలు జిల్లాల్లో 100 శాతానికి పైగా రేషన్ పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలల రేషన్ పంపిణీ జూన్ 1 నుంచి ప్రారంభం అయ్యింది. దీనిలో భాగంగా ఒక్కో లబ్ధిదారుడికి 18 కిలోల చొప్పున మొత్తం 5.72 లక్షల టన్నుల రేషన్ సిద్ధం చేశారు. ఇందులో 95 శాతం అంటే 5.40 లక్షల టన్నుల బియ్యం 30 రోజుల్లోగా పంపిణీ చేశారు. ఈ పంపిణీలో దాదాపు 2.65 కోట్ల లావాదేవీలు జరిగాయని సివిల్ సప్లయ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహాన్ తెలిపారు.కొన్ని జిల్లాల్లో 100 శాతానికి పైగా రేషన్ పంపిణీ జరిగిందని వెల్లడించారు.. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కువ మంది లబ్ధిదారులకు రేషన్ అందించారు. హైదరాబాద్‌లో 103 శాతం, మేడ్చల్‌లో 113 శాతం, రంగారెడ్డి జిల్లాలో 110 శాతం రేషన్ పంపిణీ జరిగిందని తెల్షిపరు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలసదారులకు కూడా రేషన్ అందించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు అధికారులు. అలానే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాల్లో 90 శాతానికి పైగా రేషన్ అందింది.

సెప్టెంబర్ వరకు నో రేషన్

మూడు నెలల రేషన్ పంపిణీ జూన్ 30, సోమవారంతో ముగిసింది. ఇకసెప్టెంబర్ వరకు రేషన్ పంపిణీ ఉండదని సివిల్ సప్లయ్స్ అధికారులు స్పష్టం చేశారు. ఒకేసారి 5.40 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ఎక్కువ మందికి లబ్ధి చేకూరింది. మూడు నెలల కోటాలో 5 శాతం మినహా అందరికీ రేషన్ అందించామని అధికారులు తెలిపారు.

కొత్త సాఫ్ట్‌వేర్‌తో సాంకేతిక సమస్యలకు చెక్..

రేషన్ షాపుల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) మెషీన్లలో కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించారు. దీని



ద్వారా మూడు నెలల రేషన్‌ను ఒకేసారి ఇవ్వడానికి వీలైంది. రాష్ట్రంలో 91.83 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా రేషన్ పంపిణీలో భాగంగా లబ్ధిదారుల నుంచి రేషన్ డీలర్లు రెండుసార్లు వేలిముద్రలు తీసుకుంటారు. అయితే జూన్ నెలలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఒక్కో నెలకు రెండుసార్లు చొప్పున మూడు నెలలకు ఆరుసార్లు వేలిముద్రలు తీసుకోవాల్సి వచ్చింది. దీనిని సులభతరం చేయడానికి ఆరుసార్లు వేలిముద్రలు తీసుకునే విధానాన్ని మూడింటికే పరిమితం చేశారు అధికారులు.మూడు నెలల రేషన్‌ను ఒకే నెలలో పకడ్బందీగా పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. రోజువారీగా పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకున్నామని వెల్లడించారు. మిల్లుల నుంచి సన్న బియ్యాన్ని తెప్పించి.. వెంటనే స్టాక్ పాయింట్లకు తరలించామని, అక్కడి నుంచి రేషన్ షాపులకు చేర్చామని తెలిపారు. మూడు నెలల కోటా కోసం 5.72 లక్షల టన్నుల సన్న బియ్యం సిద్ధం చేశామని అధికారులు వెల్లడించారు.

# బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలను వెనక్కి పంపిన కేంద్రం.. నెక్ట్ ఏం జరగనుంది..



అమరావతి : బనకచర్ల ప్రాజెక్ట్‌తో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు చేసిన ఫిర్యాదుల ప్రభావం కనిపిస్తోంది. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై పలు సందేహాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఇప్పుడే అనుమతులు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది. అంతే కాకుండా ఏపీ ప్రభుత్వానికి మూడు కీలక సూచనలు చేసింది. 1. ప్రాజెక్టు ప్రతిపాదకులు కేంద్ర జల సంఘం సహాయంతో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి. 2. గోదావరి నదీ జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ అవార్డ్1980కి విరుద్ధంగా ఉందన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవాలి. 3. టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ తయారీకి ముందు రాష్ట్రాల మధ్య జల పంపిణీపై క్లారిటీ కోసం కేంద్ర జల కమిషన్ అనుమతి తీసుకోవాలని కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ తెలిపింది.సముద్రంలో కలిసే గోదావరి నది మిగుల జలాలను మళ్లించి.. రాయలసీమ జిల్లాలకు అందించాలని చంద్రబాబు ప్రభుత్వం భావించింది. అందుకోసం బనకచర్ల ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. అయితే ఏపీ చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తమ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి పలువురి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రితోపాటు పలు శాఖల మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. దీంతో పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.

తెలంగాణ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్..

మరోవైపు బనకచర్ల ప్రాజెక్టుపై ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. దీనికి తెలంగాణ కేబినెట్ మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు. ఇటీవల నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో రాష్ట్ర ఎంపీలనుంచి తీసుకున్న సూచనలు, అభిప్రాయాలతో పాటు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పాటు.. భవిష్యత్ ప్రణాళికలను సీఎం రేవంత్, ఉత్తమ్ పవర్ పాయింజ్ ప్రజెంటేషన్‌లో వివరించనున్నారు.

# భారత వైమానిక దళానికి కొత్త శక్తి: త్వరలో అగ్ని-5 మిసైల్ నాన్-న్యూక్లియర్ వెర్షన్!

న్యూఢిల్లీ : భారత రక్షణ వ్యవస్థలో సమర్థవంతమైన 'అగ్ని' సిరీస్ క్షిపణుల్లో సరికొత్త వెర్షన్ అందుబాటులోకి రానుంది. అగ్ని-1 నుంచి అగ్ని-5 వరకు ఇప్పటికే వేర్వేరు వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. అగ్ని-1 రేంజ్ 700 కి.మీ నుంచి 1,200 కి.మీ వరకు ఉంటే.. అగ్ని-5 క్షిపణి 5,000 నుంచి 8,000 కి.మీ దూరంలోని లక్ష్యాలను చేధించగల సామర్థ్యంతో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిగా పేరుగాంచింది. ఇప్పుడు తాజాగా అగ్ని-5లో కొత్త వెర్షన్ రాబోతుంది. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అగ్ని-5 మిసైల్ కొత్త నాన్-న్యూక్లియర్ వెర్షన్‌ను అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ మిసైల్ ప్రత్యేకంగా భారత వైమానిక దళం కోసం రూపొందించనున్నారు. ఇది శత్రువుల బలమైన కట్టడాలను సులభంగా ధ్వంసం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.



అగ్ని-5 కొత్త లక్షణాలు..

కొత్త అగ్ని-5 మిసైల్‌లో 7.5 నుండి 8 టన్నుల బరువు గల వార్‌హెడ్ అమర్చేలా తయారు చేస్తున్నారు. ఈ మిసైల్ రెండు రకాలుగా ఉపయోగించేలా రూపొందిస్తున్నారు

1. ఎయిర్‌బరస్ట్ విధానం: ఈ మిసైల్ గాలిలో పేలి విస్తృతమైన ప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తుంది. ముఖ్యంగా శత్రువుల రన్‌వేలు, ఎయిర్‌బేస్‌లు, రాడార్ వ్యవస్థలను నాశనం చేయడంలో ఇది ప్రభావం చూపుతుంది.

2. బంకర్ బస్టర్ వార్‌హెడ్: ఇది భూమిలో 80 నుండి 100 మీటర్ల లోతు వరకు చొచ్చుకుపోయి పేలుడు సృష్టిస్తుంది. శత్రువుల భూగర్భ కమాండ్ సెంటర్లు, అణ్వాయుధాలను నిల్వ చేసిన అండర్‌గ్రౌండ్ స్థావరాలను ధ్వంసం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ మధ్య అమెరికా ఇరాన్‌పై ఈ తరహా బాంబులను ప్రయోగించి న్యూక్లియర్ సైట్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేసింది.

భారత వైమానిక దళానికి అవసరం..

ప్రస్తుతం భారత వైమానిక దళంలో అమెరికా ఉపయోగిస్తున్న %దీ%-2 బాంబర్, %+దీఖ%-57 వంటి భారీ బాంబులను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన బాంబర్ విమానాలు లేవు. కొత్త అగ్ని-5 ఈ లోటును పూరిస్తుంది. 2,500 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ మిసైల్, భారీ వార్‌హెడ్‌ను మోసుకెళ్లి శత్రు ప్రాంతాలకు సులభంగా చేరుకోగలదు. అదే సమయంలో శత్రువుల మిసైల్ రక్షణ వ్యవస్థలను తప్పించుకుని దూసుకెళ్తుంది.ఈ మిసైల్ ప్రత్యేకంగా పొరుగునే ఉండి భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న చైనా, పాకిస్తాన్‌లోని బలమైన సైనిక కట్టడాలను ధ్వంసం చేయడం కోసం రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఇప్పటికే పాకిస్తాన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసి, తన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. కొత్త అగ్ని-5తో ఈ సామర్థ్యం మరింత పెరుగనుంది.

సులభ రవాణా - వేగవంతమైన లాంచ్..


ఈ మిసైల్‌ను రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులభంగా రవాణా చేయవచ్చు. అంతేకాదు, వేగంగా ప్రయోగించడానికి అనువుగా ఉంటుంది. ఇది భారత్‌కు శత్రువుల భారీ సైనిక స్థావరాలను దూరం నుంచే నాశనం చేయగల కొత్త శక్తిని అందిస్తుంది.అగ్ని-5 మిసైల్ ఇప్పటికే భారత రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. దీని న్యూక్లియర్ వెర్షన్ 5,000 కిలోమీటర్ల పరిధి కలిగి ఉండగా, కొత్త నాన్-న్యూక్లియర్ వెర్షన్‌తో వైమానిక దళానికి మరింత అదనపు బలాన్ని అందించనుంది. ఐ=ఐూ ఈ ప్రాజెక్ట్‌ను 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. విజయవంతంగా ఈ మిస్సైల్‌ను అభివృద్ధి చేస్తే, భారత్ సైనిక సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా ఆసియా ఖండంలో భౌగోళిక-రాజకీయ సమతుల్యతను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.ఈ కొత్త అగ్ని-5 మిసైల్ భారత వైమానిక దళానికి అపూర్వమైన శక్తిని అందించడమే కాక, దేశ రక్షణ వ్యూహంలో కొత్త అధ్యాయాన్ని లిఖించనుంది.

# From ancient kilns to smart city: The metamorphosis of Moradabad

Moradabad, formerly known as Chaupala and also called Rustam Nagar, is one of the largest industrial cities in western Uttar Pradesh. Nestled on the gentle banks of the Ramganga River, it has long drawn water for its kilns and workshops — its artisans skillfully transforming molten brass into heirloom pieces. Today, Moradabad's handicraft industry and artistic brass-ware jewelry are celebrated across continents, earning it the affectionate nickname "Pital Nagri," or Brass City. Moradabad sits 165 km east of New Delhi on NH 24 (now NH 9), a crucial highway bustling with trucks, buses, and aspirations heading towards Lucknow and beyond. For local entrepreneurs, NH 24 is more than just pavement; it represents a promise of timely deliveries and access to new market frontiers. Thanks to the Hapur–Moradabad six-laning project, which opened in March 2022, the travel time to the capital has already been reduced by almost 30 per cent. Proposed upgrades — a regional airport, a 60 m-wide ring road, and a 36 m industrial corridor — are poised to further weave Moradabad into India's economic tapestry.Under the Moradabad Master Plan 2031, city planners plot an ambitious trajectory for growth and inclusion. A mega-MSME park and handicraft village will unite designers, producers, and exporters beneath one roof — transforming scattered workshops into a cohesive campus. The brass industry powerhouse already hosts 30,000–40,000 units, and recent diversification into steel, aluminium, and iron goods has bolstered resilience when global demand fluctuates. Complementing this is an Industrial Logistics Park and Knowledge City — spaces where young engineers prototype new tools and entrepreneurs pitch digital solutions. The transport infrastructure projects will link the SEZ's 58 operational units directly to the city's industrial zone, leveraging NH-24's logistic advantages.Moradabad's civic landscape is undergoing a quiet renaissance under the Smart City initiative. High-definition CCTV cameras now pepper major junctions. Digital traffic signals adjust in real time to ease morning jams, and a user-friendly online grievance portal ensures that if a streetlight fails or a pothole appears, a single click sets local teams in motion. At the heart of it all, NH 24 serves as both backbone and barometer — its steady flow mirroring the city's rhythm.Riding this growth wave, enhanced accessibility and industrial spill have ignited a real-estate boom along the NH 24 corridor. In New Moradabad, young families now settle into gleaming apartment towers. Property values have surged by 15–20 per cent in recent years, driven as much by repeat homebuyers seeking community as by corporate leases for warehouses and office parks. Master-planned townships boast verdant green belts and clubhouses, while smaller enclaves celebrate Moradabad's heritage through brass-themed public art and bustling weekend bazaars. As infrastructure steadily reshapes the urban fabric of Moradabad, a quiet transformation is taking place, people are aligning their lifestyle choices with better-planned spaces and emerging corridors of opportunity. New Moradabad is becoming the city's most promising zone for both living and investment.Led by the Moradabad Development Authority (MDA) and prominent private developers, over 1,000 acres have been earmarked for integrated development, featuring residential complexes, commercial hubs, educational zones, and abundant green spaces.The appeal is affordable, yet backed by state-planned infrastructure and rising end-user demand, without the crowding of metros. Whether you're looking to build, invest, or settle, New Moradabad offers a rare combination: the calm of a growing city and the confidence of planned progress. It's not just a place on the map, it's a destination taking shape with purpose. Healthcare, too, is emerging from its traditional cocoon. By July 2025, Moradabad will host one of Uttar Pradesh's twelve advanced food and drug testing laboratories — an institution as vital to farmers and pharmacists as the kilns are to artisans.Here, grain samples and medicine vials undergo rigorous quality checks. The forthcoming Medicity promises tertiary-care specialties from cardiology suites to maternity wings for helping families once forced to travel hours for treatment. Many health care precincts, combining modern hospitals, specialty clinics (cardiology, oncology, orthopedics), including traditional wellness centers (Ayurveda, Yoga), are being established on the same campus. While diagnostic hubs and proposed medical colleges boost research. To meet the demands, there's a hospital boom — leading specialty chains and upgrades to the District Census Hospital along NH 24 reduce patient travel times, offering lower costs, private-room comforts, and green corridor transfers. Moradabad is steadily establishing itself as an educational, medical, and financial hub even for the smaller towns and rural belts that surround it. Financially, Moradabad's growing network of banks, fintech services, and MSME-friendly institutions support not just the city but all nearby regions without the need to travel to metro cities.Education and services form Moradabad's rising undercurrent. Technical institutes offer courses in metallurgy and design, with students learning both CAD software and traditional repoussé techniques. Concurrently, the services sector — IT support for export documentation, logistics consultancies, hospitality ventures — now employs a growing cohort of graduates. Afternoon chai discussions in college canteens often pivot from exam stress to startup dreams, reflecting a city where heritage and innovation converse at every corner.Moradabad's story is one of dynamic equilibrium: honoring ancestral skill even as highways widen, nurturing small-scale artisans even as mega-parks rise. Its strategic perch on NH 24 has unlocked opportunities across industrial, residential, healthcare, and educational sectors, while a clear Master Plan lays out milestones for the coming decades. In every clink of brass, every new road sign, and every skyline silhouette, you sense a city writing its next chapter — one that marries the warmth of handmade crafts with the pulse of modern ambition. Crafted in the spirit of Moradabad's artisans and the promise of NH 24, where every mile tells a story of heritage reborn and horizons expanded.

# Strategic realignment in a shifting world order

Against the backdrop of global instability, India is recalibrating its strategic posture. Anchored in a blend of realism, regional engagement, and democratic values, India's maritime vision is emerging as the mainstay of its foreign policyIn recent years, international politics has seen the rise of several popular yet complex terminologies — bandwagoning, strategic autonomy, plurilateralism, and epistemic communities. These concepts have grown in prominence alongside earlier ideological debates such as the "End of History" and the "Clash of Civilisations" that dominated post-Cold War discourse.As the global order continues to undergo sweeping changes, many once-stable doctrines now stand challenged, highlighting an enduring truth of international relations: change remains the only constant. Amid this flux, a notable evolution has emerged — the strengthening of strategic and democratic bonds between the United States and India, the world's oldest and largest democracies. While several global regions continue to simmer under conflict — West Asia and the Ukraine-Russia war being prime examples — India and the US have taken steps towards enhancing mutual cooperation in defence, trade, and global governance.In this environment, nations are urgently seeking robust strategic mechanisms to preserve sovereignty and national interest. The resurgence of offensive realism as a philosophical framework underscores this strategic recalibration. As great powers jostle for influence, the 19th-century maritime doctrine of Alfred Thayer Mahan — that control of the seas equates to global dominance — has resurfaced with striking relevance. Maritime security, therefore, has become the linchpin of modern geopolitics. Oceans are no longer viewed simply as trade routes but as strategic zones essential to regional stability, economic resilience, and defence readiness. Recognising this, India has been working to secure its maritime frontiers, particularly within the framework of its Neighbourhood First Policy and its vision of Security and Growth for All in the Region (SAGAR).These principles aim not only to foster regional collaboration but also to establish India as a stabilising maritime power in the Indian Ocean. One of the strongest manifestations of India's maritime strategy has been its deepening cooperation with countries like Mauritius. Recent Indo-Mauritius coordination exemplifies India's intent to build an integrated network of partnerships, especially in response to assertive moves by other regional powers. This includes countering China's growing influence through its Belt and Road Initiative (BRI), military bases such as the one in Djibouti, and the strategic encirclement of India via the "String of Pearls" doctrine. In response, India has forged closer security partnerships with countries in the Indian Ocean Region (IOR) such as Sri Lanka, Maldives, Seychelles, Bangladesh, and Mauritius. A coastal radar surveillance network has been established, alongside the Indian Ocean Region Information Fusion Centre (IFC-IOR), which shares real-time intelligence to enhance situational awareness. These steps ensure that India remains agile in detecting and responding to maritime threats. India's defence preparedness has also been fortified with procurements like the Indo-Russian BrahMos supersonic cruise missile and advanced components for its Air Force's MIG-29 jets. Parallelly, the Necklace of Diamonds strategy — India's response to China's "String of Pearls" — is bearing fruit through naval partnerships and infrastructural projects in Oman, Myanmar, Chabahar Port in Iran, and the Changi Naval Base in Singapore.Underpinning these efforts is India's Act East Policy, which seeks to reinforce economic, cultural, and strategic ties with East and Southeast Asian nations. Through an expanded network of ports, high-quality medical assistance, humanitarian relief, and joint patrolling initiatives, India is also working to build a resilient and secure Indo-Pacific architecture. Crucially, this strategic reorientation



demands not just naval might but also consensus and diplomatic cohesion. India has led calls for a unified maritime policy across the IOR. The emphasis now lies in gathering all regional actors at a common table to forge cooperative responses to transnational challenges — ranging from piracy and drug trafficking to terrorism, cybercrime, and climate-induced threats. India's leadership in climate action and sustainable development has further bolstered its diplomatic credentials. The country has advocated for renewable energy cooperation and equitable access to technological resources among developing nations. These initiatives not only support the environmental resilience of small island nations but also reinforce India's role as a responsible global actor.India's trade volumes with its neighbouring nations have surged significantly in the last half-decade, reflecting the success of its regional engagement strategy. The bolstered economic ties are increasingly complemented by military-to-military cooperation and strategic dialogues, ensuring a multi-layered relationship that transcends transactional interests. In 2023, the Quad (comprising India, the US, Japan, and Australia) took a decisive step forward through the panel titled "The Quad Squad: Power and Purpose of the Polygon." Member nations reiterated their commitment to safeguarding the Pacific and Indian Ocean regions. The Quad's focus on maritime security, resilient infrastructure, and capacity-building for smaller nations aligns perfectly with India's SAGAR doctrine.This initiative also strengthens the Indian Ocean Rim Association (IORA), where India's growing leadership continues to receive global acknowledgement. Looking ahead, there's a growing consensus on the need for a multi-tiered strategic mechanism to safeguard maritime trade routes, tackle piracy, and counter emerging threats such as smuggling, cyberattacks, and transnational terrorism. Creating resilient alliances that can jointly withstand the impact of such challenges will remain central to India's foreign policy calculus. This collaborative spirit is not merely a reflection of geopolitical necessity — it is also rooted in India's cultural philosophy of Vasudhaiva Kutumbakam, the world as one family. The idea is not just to defend borders but to co-develop strategies that promote shared prosperity, regional equity, and timely support during crises. In conclusion, India's maritime and strategic vision is undergoing a significant transformation — blending realism with regional empathy and diplomatic foresight. From countering China's BRI to building strategic depth through its Necklace of Diamonds, India is carving out a stable and inclusive maritime architecture.By integrating security, economic, and environmental priorities, India offers a roadmap that blends traditional wisdom with modern statecraft.The coming years will be crucial. The success of India's strategy lies in its ability to ensure that new geopolitical frameworks are inclusive, robust, and adaptable to the fast-evolving international order. This approach will not only preserve regional peace and prosperity but will also project India as a pivotal force in shaping the contours of 21st-century global diplomacy.

# Language imposition row

Maharashtra withdraws its resolution to implement 3-language policy after huge backlash in the stateThe Maharashtra Government has withdrawn two Government resolutions (GRs) related to the implementation of the three-language policy in schools, following a fierce backlash from opposition parties and civil society over what was perceived as the imposition of Hindi. Chief Minister Devendra Fadnavis announced that a new committee headed by noted educationist Dr Narendra Jadhav would re-examine the language policy in detail and submit a report within three months. Until then, both resolutions issued on April 16 and June 17 have been scrapped.The controversy first erupted when the Government issued a GR in April making Hindi a compulsory third language for students in Classes 1 to 5 in English and Marathi medium schools. Opposition parties, including the Shiv Sena (UBT), Nationalist Congress Party (Sharad Pawar faction), and Maharashtra Navnirman Sena, termed the policy an attempt to erode regional identity and promote a cultural homogenisation under the guise of national integration. The resistance to Hindi is not unique to Maharashtra; southern states like Tamil Nadu, Karnataka, Kerala, and Andhra Pradesh have historically pushed back against any perceived attempt to promote Hindi at the expense of their native languages. This opposition is rooted in a mix of cultural pride, historical memory, and concerns about linguistic equity. In states like Tamil Nadu, anti-Hindi agitations of the 1960s left a deep imprint, shaping the political and cultural outlook for generations. In Maharashtra, the assertion of Marathi identity has always played a central role in political discourse. Any attempt to dilute this through what is seen as a "national" agenda often provokes strong emotional and political responses. The core concern in these regions is that Hindi, already dominant in the central Government and national media, is being imposed through educational policies that ignore local linguistic contexts. Critics argue that while students in non-Hindi-speaking states are expected to learn Hindi, there is no reciprocal encouragement for Hindi-speaking students to learn regional languages like Marathi, Tamil, or Kannada. This one-sided policy direction fosters a sense of marginalisation and cultural erosion. At its heart, this controversy is a reflection of India's enduring challenge: how to balance national integration with linguistic diversity.Language in India is more than a means of communication; it is an emblem of identity, history, and emotional belonging. The issue is not with learning Hindi per se, but with the manner in which it is introduced and the lack of choice it implies. Voluntary, interest-driven language learning is welcome. Coercive mandates, however, tend to backfire. Going forward, Maharashtra's decision to put the policy on hold and form an expert panel is a step in the right direction. It acknowledges the need for dialogue, consultation, and a broader consensus on something as sensitive as language education. India's strength lies in its linguistic diversity. Efforts to unify the country through language should celebrate that plurality rather than suppress it. As the panel led by Dr Jadhav begins its work, the hope is that it will recommend a policy that upholds the rights of every child to learn the language he wants.


# How extreme weather is undermining India's infrastructure and economy

From roads that melt in summer heat to power plants shutting down for lack of water, and telecom networks buckling under extreme weather stress, India's highways, railways, energy grids, ports, and defence posts are increasingly vulnerable to climate shocksClimate change isn't just about erratic rains, heatwaves, and extreme weather events leading to natural disasters; it's silently and actively wearing down the very backbone of our nation, impacting its infrastructure and consequently its economy in a very subtle manner. India's essential infrastructures — from the highways and railways to power grids, ports, airports, water systems, and telecom networks — are facing a growing crisis.As if in science fiction, railway tracks, originally designed to operate within a limited temperature range, are reported to be twisting like snakes in the extreme summer heat, and newly paved roads melt under one's feet. In 2023, extreme heatwaves saw railway tracks buckle and twist in places like Jharkhand's Dilwa station. Similar incidents were reported across several states, leading to the deployment of special monitoring teams, strict summer safety protocols, and even speed restrictions on vulnerable sections to prevent accidents. Our roads are suffering too. In April 2023, a brand-new 200-metre stretch of road in Surat, connecting the Chandra Shekhar Azad Bridge to Adajan Patiya, literally began to melt under scorching heat. This incident starkly highlighted how fragile Indian roads become if they are not made from climate-resilient materials and consider outdated temperature thresholds.Excessive rains bring a different set of problems. Rainwater seeps into tiny cracks developed due to extreme weather conditions creating potholes and, in severe cases, causing large road sections to collapse. Considering that over 60 per cent of goods and 85 per cent of people in India depend on road transport, such climate-induced damage is a huge threat. It impacts our safety, access to healthcare systems, the efficiency of supply chains for essential goods, and ultimately, the country's economic development. The power supply also feels the heat, quite literally. Hydropower, which makes up about 13 per cent of the country's energy, is at risk. Its reliance on steady river flows makes it vulnerable to erratic monsoons, landslides, and melting glaciers, all of which can disrupt power generation. Similarly, thermal power plants, which provide about 83 per cent of India's electricity, need massive amounts of water for cooling. This makes them incredibly vulnerable, impacts generation capacity and may trigger electricity shortfalls across critical regions. The Parli thermal power station in Maharashtra, crucial for its Marathwada region, has faced repeated shutdowns due to dangerously low reservoir levels. In March 2016, the 1,720 MW Raichur Thermal Power Station in Karnataka was also forced to shut several units amid severe water shortages. Between 2013 and 2016, 14 of India's 20 largest thermal utility firms had to suspend operations at various points due to insufficient water, causing an estimated loss of `9,100 crore. With soaring heatwaves, demand for electricity goes up pushing the power grids to their limits. Delhi's power demand in the summer of 2024 breached 8,300 megawatts — the highest ever recorded in the National Capital Territory — placing immense stress on the city's electrical infrastructure. The hot climate and stressed electrical infrastructure contribute to a sharp rise in electrical fires. The telecommunication systems are under pressure since the mobile towers, data centres, and internet cables are also at risk from floods, strong winds, and extreme heat. Data centres, needing cool environments, are at constant risk of overheating during heat waves, threatening service continuity. In addition to the civilian set-up, the defence infrastructures are also increasingly exposed to extreme weather conditions.On the coasts, cyclonic storms and coastal flooding impact the naval facilities. The Hudhud in 2014, for example, caused extensive damage to facilities on the eastern coast. In the Himalayas, Indian Army posts in high-altitude regions like Siachen and parts of Ladakh do face the impact of glacial retreat and unpredictable weather. Melting permafrost weakens foundations, while sudden avalanches and flash floods pose increasing risks to soldiers and supplies. In 2021, a glacier burst in Uttarakhand's Chamoli district destroyed bridges and roads critical to the region.The vulnerability of urban infrastructure to climate-change-related vagaries gets further increased due to unplanned constructions on wetlands, blocking of drains, paving of areas, and lack of infrastructure upgradation. In Bengaluru, for example, rainfall in September 2022 inundated major tech parks and upscale housing complexes, causing the requirement of an estimated



`225 crore for repair to roads and buildings, and restoration of businesses. Bengaluru's IT sector suffered major disruptions, with productivity losses running into millions.Chennai's catastrophic floods in December 2015, which killed over 400 people and caused thousands of crores in property damage highlight the dangers of ignoring urban hydrology and the impact of climate change. Mumbai's vulnerability to flooding has been on public display almost every monsoon season with the July 2005 deluge etched in memory: 944 mm of rainfall in a single day, claiming over 1,000 lives. In 2023, parts of central and east Delhi went underwater, revealing that the capital's aged and often clogged drainage systems are easily overwhelmed by erratic rainfall. The Hyderabad flash floods of October 2020 were contributed by cloudbursts, delivering over 190 mm of rainfall in 24 hours.Over 70 people lost their lives, thousands were displaced, and property damage was estimated at over `8,000 crore. Again, the devastating impacts of Cyclone Amphan in 2020 and Cyclone Yaas in 2021 laid bare the fragility of its urban systems in the wake of extreme weather activities. While urban centres like Guwahati are witnessing repeated waterlogging and landslides; the 2013 Kedarnath disaster, floods in Srinagar in 2014, and the unusually heavy rains in 2019 in Patna with immense damages therefrom are a stark reminder of the urgent need to prioritise climate change preparedness.Insecurity over land and water is contributing to rising conflicts between communities, especially in regions where traditional resource-sharing systems are breaking down under environmental stress. The "climate-displaced" populations that comprise mostly poor people often lack legal protection and access to adequate compensation, exacerbating existing inequalities. Simultane ously, the burden on public institutions — healthcare, forestry, sanitation, disaster response, and policing — continues to grow, making it harder for the state to deliver services equitably. The conceptualisation of forests as a form of natural infrastructure is gaining increasing traction, emphasising their critical role in providing essential ecosystem services that directly parallel those traditionally associated with human-built systems.Much like engineered infrastructures, forests regulate hydrological cycles, contributing significantly to flood control through water retention and gradual release; and perform large-scale carbon sequestration, acting as vital sinks for atmospheric carbon dioxide. This perspective can facilitate a shift towards more sustainable planning and development practices that integrate natural capital alongside conventional infrastructure investments. Climate-proofing India's future has no alternative.The recurring incidences of damage to infrastructure relatable to climate change expose dangerous flaws in our infrastructure, much of which, built decades ago, simply wasn't designed for today's climate extremes. India needs a major shift in how it plans and develops. It must design for the future (i.e., build infrastructure that can withstand higher temperatures, heavier rains, and stronger storms); protect natural defences by restoring forests, lakes, wetlands, and green spaces; implement land-use regulations that consider climate risks; and prioritise funds for climate-resilient upgrades and advanced early warning systems.Simultaneously it must involve local communities in planning and disaster preparedness and empower them duly recognising their unique knowledge. Addressing the emergent challenges requires not just environmental action, but coordinated policy efforts across urban development, environment, forestry, health, and disaster management to ensure that climate resilience goes hand in hand with social justice and national cohesion. Climate change is no longer a distant threat; it's here, impacting every aspect of our lives. Addressing it isn't just an environmental issue; it's crucial for India's economic stability, social well-being, and national security. The time to act is now.







## వైట్, రెడ్ బాల్‌తో భారత్ ప్రాక్టీస్.. ఎందుకంటే?



ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌కు ముందు టీమిండియా పేసర్లు రెడ్, వైట్ బాల్‌తో ప్రాక్టీస్ చేస్తున్నారు. సుదీర్ఘ కాలం వైట్ బాల్ క్రికెట్ ఆడిన భారత ఆటగాళ్లు ఆ అలవాట్లను వదిలించుకోవడంతో పాటు టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన ప్రాథమిక బౌలింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు రెండు బంతులతో ప్రాక్టీస్ చేస్తున్నారు.ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు భారత పేసర్లు ఎక్కువగా వైట్‌బాల్ క్రికెట్ ఆడారు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడిన టీమిండియా.. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడింది. అనంతరం రెండు నెలల పాటు ఐపీఎల్ 2025 సీజన్ జరగ్గా.. భారత పేసర్లంతా ఈ మెగా టోరనీ ఆడారు.వైట్‌బాల్ ఫార్మాట్‌లో బౌలర్లు తరచుగా వికెట్లు తీయడం లేదా పరుగులు కట్టడి చేయడంపై మాత్రమే దృష్టి పెడతారు. అందుకోసం బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించే ప్రయత్నం చేస్తారు. స్లో బాల్స్, షార్ట్ పిచ్ డెలివరీలను సంధిస్తుంటారు. అయితే టెస్ట్ క్రికెట్ పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉంటాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో బౌలర్లు ఎక్కువగా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్‌లో వికెట్లు తీయాలంటే సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయడంతో పాటు బంతిని స్వింగ్ చేయాలి. సీమ్‌ను ఉపయోగించి బంతిని స్వింగ్ చేసే నైపుణ్యం తెలియాలి. అయితే వైట్ బాల్ క్రికెట్ అలవాట్లు రెడ్ బాల్ క్రికెట్‌లో ప్రతికూలంగా మారే అవకాశం ఉంది.ఈ క్రమంలోనే భారత పేసర్లకు రెడ్ బాల్, వైట్ బాల్ వ్యత్యాసం తెలియజేసేందుకు రెండు బంతులతో ప్రాక్టీస్ సెషన్ నిర్వహించినట్లు టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తెలిపారు. ఈ ప్రాక్టీస్ వల్ల టెస్ట్ ఫార్మాట్‌కు సంబంధించిన ప్రాథమిక విషయాలు తెలిసొస్తాయని చెప్పారు. వైట్ బాల్ ఫార్మాట్‌పై వ్యూహాలు పనికిరావని, టెస్ట్ క్రికెట్‌లో లైన్ అండ్ లెంగ్త్, సీమ్ పొజిషన్, స్వింగ్ చేయడం ఎంత ముఖ్యమో అనే విషయం ఆటగాళ్లకు అర్థమవుతుందన్నారు. వైట్ బాల్ ఆరంభంలో మాత్రమే స్వింగ్ అయితే.. రెడ్ బాల్ ఎక్కువ సేపు స్వింగ్ చేయవచ్చనే విషయం కూడా ఆటగాళ్లకు తెలుస్తొందని ర్యాన్ టెన్ చెప్పుకొచ్చారు. టెస్ట్ క్రికెట్‌కు సమర్థవంతంగా సిద్ధమవ్వాలనే లక్ష్యంతోనే ప్రాక్టీస్‌లో ఈ పద్దతిని అనుసరిస్తున్నామని చెప్పారు.

## ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ గెలవాలంటే.. టీమిండియా అతన్ని ఆడించాలి: మాజీ సెలెక్టర్

ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే గుడ్ న్యూస్ చెప్పాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉన్నాడని తెలిపాడు. అతనికి విశ్రాంతి ఇచ్చే విషయంపై తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు.వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతాడని టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపింది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రాకు రెండో మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పిస్తారని వార్తలు వచ్చాయి. ఇప్పటికే తొలి టెస్ట్ ఓడిన టీమిండియా 0-1తో వెనుకంజలో నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా రెండో టెస్ట్ ఆడకపోతే తీవ్ర నష్టం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సోమవారం మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. బుమ్రా రెండో టెస్ట్ ఆడుతాడని తెలిపాడు.'జస్‌ప్రీత్ బుమ్రా ఖచ్చితంగా రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉంటాడు. అతను ఐదు మ్యాచ్‌ల్లో మూడే ఆడుతాడనే విషయం అందరికి తెలిసిందే. అయితే తొలి టెస్ట్ తర్వాత కోలుకోవడానికి అతనికి 8 రోజుల విశ్రాంతి లభించింది. కానీ.. పరిస్థితులు, వర్క్‌లోడ్ దృష్టిలో ఉంచుకొని తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో ఎలా ముందుకు వెళ్లాలనే విషయంపై ఆలోచనలు చేస్తున్నాం. బుమ్రా విశ్రాంతి విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇతర ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై కూడా ఫోకస్ పెట్టాం. ప్రస్తుతానికి బుమ్రా టీమ్ సెలెక్షన్‌కు అందుబాటులో ఉన్నాడు. ఈ టెస్ట్‌ను ఆడించడం ద్వారా జట్టుకు లాభం జరుగుతుందని భావిస్తే బుమ్రాను ఆడిస్తాం. వాతావరణ, పిచ్ ఎలా ఉందనే విషయాన్ని బట్టి తుది నిర్ణయం తీసుకుంటాం. అవసరమైతే ఇద్దరు స్పిన్నర్లతో కూడా బరిలోకి దిగుతాం.'అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు.

# ఆ సమయంలో మృణాల్ స్వీయ నిర్భందం

తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం అర డజనుకు పైగా సినిమాలు చేస్తోంది. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీ, తమిళ్ సినిమాల్లోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగు లో ఈమె నటిస్తున్న డెకాయిట్ సినిమా కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అడవి శేష్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమా ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఈమె అల్లు అర్జున్ సినిమాలో ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి.అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాతోనూ మృణాల్ ఠాకూర్ రాబోతుంది. మెయిన్ హీరోయిన్‌గా దీపికా పదుకునే హీరోయిన్‌గా నటిస్తుండగా, కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించబోతుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. గతంలో కాస్త లావుగా, బొద్దుగా ఉన్న మృణాల్ ఠాకూర్ ఇప్పుడు సన్నగా నాజూకుగా కనిపిస్తూ ఉంటుంది. అందుకోసం చాలా కష్టపడాల్సి వస్తుందని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వర్కౌట్స్, డైట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను డైట్ చేసేందుకు చాలా కష్టపడుతాను అంది. అంతే కాకుండా తనకు తాను చాలా కండీషన్స్ పెట్టుకుంటాను అంది.ముఖ్యంగా ఇంట్లో ఏదైనా ఇష్టమైన వంట చేస్తున్న సమయంలో నన్ను నేను రూమ్‌లో నిర్భందించుకుంటాను. ఆ సమయంలో నన్ను నేను కంట్రోల్ చేసుకోవడం కోసం చాలా కష్టపడుతాను అని గట్టిగా నవ్వేసింది. మృణాల్ మాత్రమే కాకుండా చాలా మంది హీరోయిన్స్ అందం కాపాడుకోవడం కోసం, బరువు పెరగకుండా ఉండటం కోసం ఇష్టమైన ఆహారం తీసుకోకుండా దూరంగా ఉంటారు.



మృణాల్ ఠాకూర్ ఇష్టమైన ఆహారంకు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. జిమ్‌లో ఈమె చేసే వర్కౌట్ ఫోటోలు, వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం.ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ నటించిన 'సన్నాఫ్ సర్దార్ 2' సినిమా విడుదలకు రెడీ అవుతోంది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఆ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఇప్పటి వరకు సాలిడ్ విజయాన్ని సొంతం చేసుకోలేదు. ఈ సినిమాతో ఆ లోటును భర్తీ చేస్తుందా అనేది చూడాలి. తెలుగులో వరుసగా ఆఫర్లు వస్తున్నా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. ఎక్కువగా నార్త్ సినిమాల్లో నటించాలని ఈమె కోరుకుంటుంది. బాలీవుడ్‌లో అడుగు పెట్టి దశాబ్ద కాలం అయినా కూడా రాని గుర్తింపు టాలీవుడ్‌లో తక్కువ సమయంకే వచ్చింది. అయినా బాలీవుడ్ పైనే ఈమెకు మక్కువ అని కొందరు అంటూ ఉంటారు. మృణాల్ మాత్రం తనకు అన్ని భాషల్లో నటించాలని ఉంటుంది, నటనకు ఆస్కారం ఉన్న ప్రతి పాత్రను చేసేందుకు తాను రెడీ అన్నట్లుగా గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.

## కీర్తి పారితోషికం ఈక్వేషన్..వాళ్లంతా నోర్మూసేలా!



హీరోలతో సమానంగా పారితోషికాలు హీరోయిన్లకు ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరోయిన్లు కొంత మంది ఈ విషయంలో గట్టిపోరాటమే చేస్తున్నారు. దీపికా పదుకొణే, విద్యా బాలన్, కరీనా కపూర్, అలియాభట్ , కత్రినా కైఫ్ లాంటి భామలు పబ్లిక్ గానే డిమాండ్ చేసారు. హీరోలకు ఏ విషయంలో తక్కువ? మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో ఇక మార్పులు రావా? ఎందుకు ఈ వివక్ష అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన సందర్భాలు కోకొల్లలు.వీళ్లను మించి టైర్ 2 భామలైతే మరింతగా తమ గళాన్ని వినిపించారు. తాజాగా కీర్తి సురేష్ పారితోషికం విషయంలో ఓ కొత్త ఈక్వేషన్ తెరపైకి తెచ్చింది. ఒక హీరో ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు ఎలా వస్తారో? అదే స్థాయిలో హీరోయిన్ ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు వచ్చినప్పుడు సమాన పారితోషికం అడిగితే బాగుంటుంది? అలాంటి వాళ్లకు కచ్చితంగా డిమాండ్ చేసే అధికారం ఉంటుందని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది.తన వరకూ పారితోషికం అన్నది లాస్ట్ ఆప్షన్ గా ఉంటుందంది. ముందుగా కథ, అందులో తన పాత్ర ఎలా ఉంటుందో చూస్తాను తప్ప పారితోషికం ఎంత చెల్లిస్తారు? అన్నది ఏనాడు ఆలోచించలేదంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన సినిమాల విషయంలో ఇదే రూల్ పాటించానని..భవిష్యత్ లోనూ ఇలాగే ఉంటానని తెలిపింది. మృణాల్ ఠాకూర్ కూడా కీర్తి విధానంలోనే సినిమాలు చేస్తోంది. డబ్బు కంటే చేసే పాత్రకు ప్రాధాన్యత ఇస్తుంది.వీళ్లిద్దరు ఇండస్ట్రీలో రేర్ పీస్ లు. చాలా మంది భామలు పారితోషికం తర్వాత పాత్రల గురించి చర్చిస్తుం టారు. పాత్ర ఎంత గొప్పదైనా నచ్చిన పారితోషికం చెల్లించకపోతే నిర్మొహమాటంగా ఆ ప్రాజెక్ట్ ను వదులు కుంటారు. ఈ విషయంలో నిర్మాతలు కూడా తక్కువేం కాదు. డిమాండ్ ఉన్న వాళ్ల వైపే మెగ్గు చూపడంతో వాళ్లు కొండెక్కి కూర్చుంటారు. ఇండస్ట్రీలో ఈ విధానం మారాలని దిల్ రాజు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటారు.

## ఆ నమ్మకంతోనే కొరటాల కొత్త హీరోని ట్రై చేయలేదా?

'దేవర' తర్వాత కొరటాల శివ కొత్త ప్రాజెక్ట్ ఏంటి? అంటే 'దేవర -2' మాత్రమే. ఈ విషయంలో కొరటాల క్లియర్ గా ఉన్నారు. 'దేవర'- 'దేవర 2' మధ్య మరో సినిమా చేస్తానని కొరటాల ఏ సందర్భంలోనూ చెప్పలేదు. అయితే 'దేవర' అనంతరంమే 'దేవర 2' ఉంటుందనుకున్నారంతా. ఇదంతా ప్రేక్షకుల ఊహ మాత్రమే. కొరటాల లాజిక్ ప్రకారం 'దేవర' తర్వాత ప్రశాంత్ నీల్ తో తారక్ డ్రాగన్ చేస్తాడు. ఇది ఓ ఆర్డర్ ప్రకారం వెళ్తుంది.సడెన్ గా డ్రాగన్ తెరపైకి రావడంతో 'దేవర2' ఉందనే ప్రచారం జరిగింది. ఎందుకంటే 'దేవర' కు డివైడ్ టాక్ వచ్చిన నేపథ్యంలో 'దేవర 2' ఉండదని ప్రచారం జరిగింది. కానీ ఆ విషయాన్ని కొరటాల కంటే ముందుగా ఎన్టీఆర్ ఖండించాడు. 'డ్రాగన్' తర్వాత మొదలయ్యే సినిమా 'దేవర 2'గా క్లారిటీ ఇచ్చారు. ఇక కొరాటాల తాను చేయాల్సిందల్లా చేస్తున్నాడు. 'దేవర 2' తో మొదటి భాగంపై వచ్చిన అన్ని లెక్కలు సరిచేసేలా స్క్రిప్ట్ ని తీర్చిదిద్దుతున్నాడు.ముందే స్క్రిప్ట్ రెడీ అయినా ఇప్పుడా కథకు మెరుగులు దిద్దుతున్నాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుంది? అన్నది అందరిలో ఉన్న అతి పెద్ద సందేహం. 'డ్రాగన్' వచ్చే ఏడాది మిడ్ లో రిలీజ్ అవుతుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఆ ప్రకారం జరిగితే ఇబ్బంది లేదు. కొరటాలకు సమయం వృద్దా కాదు. కానీ అప్పటికీ రిలీజ్ కాకపోతే కొంత సమయం వృద్ధా తప్పదు.కాగా ఇక్కడ మరో విషయం కూడా తెరపైకి వస్తుంది. 'డ్రాగన్' షూటింగ్ ఓ కొలిక్కి రాగానే తారక్ 'దేవర 2' కి డేట్లు ఇచ్చేస్తాడని తాజాగా వినిపిస్తోంది. డిసెంబర్ నుంచి ఆయన డేట్లు ఇచ్చే అవకాశం ఉందని ప్రచా రంలో ఉంది. ఆ నమ్మకంతోనే కొరటాల కూడా మరో హీరో కోసం ప్రయత్నించడం లేదన్నది తాజా సమాచారం.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM